దారి కష్టాలు..



సిరికొండ మండలంలోని రాజులుగూడకు కాలినడకన వెళ్తున్న వైద్య సిబ్బంది (ఫైల్)

- అభివృద్ధికి దూరంగా గిరిజన గ్రామాలు
- కిలో మీటర్లు కాలినడకే..
- అంబులెన్స్ వెళ్లలేని గ్రామాలెన్నో

ఇచ్చోడ: ఆదివాసీ గిరిజన గ్రామాలకు దారి కష్టాలు వెంటాడుతునే ఉన్నాయి. మారుమూల గిరిజన గ్రామాల ప్రయాణం నరకంగా మారింది. ఏళ్లు గడుస్తున్నా.. గిరిజన గ్రామాల రోడ్లకు మోక్షం కలగడం లేదు. వేసవిలో రాళ్ల రప్పలు, గుంతలు, వర్షంలో బురదమయమై రోడ్లు, దారిలో వాగులు, వంకలతో వాహనాలు వెళ్లే పరిస్థితి లేక పోవడంతో కాలినడకన ప్రయాణించాల్సి వస్తోంది. అత్యవసర సమయంలో గ్రామాలకు అంబులెన్స్ కూడా రాని పరిస్థితి. సరైన రోడ్డు సౌకర్యాలు లేక అత్యవసర సమయాల్లో ఆస్పత్రికి చేరుకోలేక అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. వాగులపై వంతెనలు లేకపోవడంతో చాలా గ్రామాలు వర్షాకాలంలో రెండు నెలలుగా బాహ్యప్రపంచంతో సంబంధాలు ఉండటం లేదు.

రోడ్డు లేని గ్రామాలు..

ఇచ్చోడ మండలంలోని బావోజీపేట్, చిన్నసల్యాతతద, గుండి, గుండివాగు, జోగిపేట్, సిరికొండ మండలంలోని బొజ్జుగూడ, పాలవాగు, జెండాగూడ, బుర్సిగుట్ట, దర్మన్నపేట్, నేరడిగొండ మండలంలోని అద్దాల తిమ్మాపూర్, లక్ష్మీపూర్, పీచర, నాగమల్యాల్, మాట్‌లోద్ది, రెంగన్‌గూడ, ఏసుగూడ, సేవదాస్‌నగర్, గాజిలి, బజార్‌హత్నూర్ మండలంలో గిరిజాయి, డెడ్రా, మాన్కపూర్, ఉమార్ద, ఇంద్రానగర్, రాజులగూడ, చున్నుమియాతండా, కొత్తపల్లి, భీంపూర్ మండలంలో గుబిడి, గుబిడిపల్లి గ్రామాలకు రోడ్ల సౌకర్యం లేదు. ఏళ్లు గడుస్తున్నా.. ప్రజాప్రతినిధులు తమ గ్రామాలకు కనీసం రోడ్డు సౌకర్యం కూడా కల్పించలేక పోతున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రోడ్డు సౌకర్యం కల్పించాలి



ఏళ్లుగా రోడ్డు కోసం అధికారులకు, నాయకులకు వినవిస్తున్నాం. కానీ రోడ్డు సౌకర్యాం కల్పించడం లేదు. వర్షాకాలంలో నాన ఇబ్బందులకు గురవుతున్నాం. ఆరు కిలో మీటర్ల కాలినడకన నడిచి సిరిచెల్మ చేరుకొని అక్కడి నుంచి ఇచ్చోడ, ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది.

– శంకర్, బావోజీపపెట్, ఇచ్చోడ మండలం

ప్రపంచానికి దూరంగా..



వర్షకాలంలో మూడు నెలల పాటు బాహ్య ప్రపంచానికి దూరంగా ఉంటున్నాం. మట్టిరోడ్లు, వాగులపై వంతెనలు లేక పోవడంతో మా గ్రామాల పరిస్థితి దయనీయంగా ఉంది. రోడ్డు సౌకర్యం కల్పించి అదుకోవాలి.

– సిడాం సుంగు, పాలవాగు, సిరికొండ మండలం

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నేరడిగొండ: జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలతో బోథ్ నియోజకవర్గంలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. అత్యవసరమైతే తప్పా బయటికి రాకూడదని సూచించారు. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే అవకాశాలు ఉన్నాయని, ఎలాంటి అత్యవసరం ఉన్నా వెంటనే అధికారులను సంప్రదించాలని కోరారు. అలాగే పొలాలకు వెళ్లే వారు తడిసిన విద్యుత్‌స్తంభాలను తాకవద్దని, చెట్ల కింద ఉండొద్దని సూచించారు.

బోథ్: లోతట్టు గ్రామాల ప్రజలు భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని బోథ్ ఎస్సై రాము అన్నారు. వాగులు, కాలువలు, చెరువుల దగ్గరకు వెళ్లకూడదన్నారు. వర్షంలో వాహనాలను నడిపే సమయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. లోలెవల్ వంతెన వద్ద వరద తాకిడికి కొట్టుకువచ్చిన చెట్లను, కొమ్మలను, కట్టెలను జేసీబీ తొలగించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసులకు, 100డయల్ చేయాలన్నారు.



ఇచ్చోడ: రోడ్డు పరిశీలిస్తున్న ఎంపీడీవో లక్ష్మణ్

ఇచ్చోడ: జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో లక్ష్మణ్ అన్నారు. ఆదివారం మండలంలోని గేర్జం వద్ద కోతకు గురైన రోడ్డను పరిశీలించి మాట్లాడారు. గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీవర్షాల కారణంగా పలు చోట్ల రోడ్లు కోతకు గురైనట్లు తెలిపారు. లోతట్టు ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. రైతులు పొంగిపొర్లుతున్న వాగులు దాటవద్దన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

బేల: ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదివారం మండలంలోని టాక్లీ గ్రామంలో పాయల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామస్తులకు స్వచ్ఛమైన తాగునీరు అందించడానికి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద్, నియోజకవర్గం కన్వీనర్ బోయర్ విజయ్, మండల అధ్యక్షుడు దత్తా నిక్కమ్, ఠాక్రే మురళీధర్, బోనిగిరివార్ గణేష్, మెంచు నరేందర్, కొండయ్య, ఠాక్రే సందీప్, ధర్నే జీవన్ పాల్గొన్నారు.



నీళ్ల డబ్బాను అందిస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

పేదలకు రిజర్వేషన్ కల్పించిన ఘనత మోదీకే దక్కుతుంది

ఆదిలాబాద్‌రూరల్: అగ్రవర్ణ నిరుపేదలకు రిజర్వేషన్ కల్పించిన ఘనత ప్రధాని నరేంద్ర మోదీకే దక్కుతుందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదివారం మావల మండల కేంద్రంలోని పద్మనాయక కల్యాణ మండపంలో నిర్వహించిన వెలమ ఎంప్లాయిస్, పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశానికి హాజరయ్యారు. అంతకుముందు సంఘం సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. వెల్మ సంఘం అభివృద్ధితో పాటు కులస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. త

తాగి వాహనాలు నడపొద్దు

తాంసి: వాహనదారులు మద్యం తాగి వాహనం నడపొద్దని భీంపూర్ ఎస్సై కలీమ్ సూచించారు. ఆదివారం సిబ్బందితో కలిసి మండలంలోని సెంటర్ సాంగి గ్రామం వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేశారు. ప్రతిఒకరూ రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు. వాహన పత్రాలను సైతం వెంట ఉంచుకోవాలన్నారు. నిబంధనలు పాటించని వాహనదారులకు జరిమానా విధించారు. వారి వెంట సిబ్బంది గోకుల్ యాదవ్, రాము ఉన్నారు.



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

తైక్వాండో పోటీల్లో ప్రతిభ

ఆదిలాబాద్‌టౌన్: రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో జిల్లా విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. మంచిర్యాలలో ఆదివారం నిర్వహించిన పోటీల్లో పది బంగారు పతకాలు, పది రజత పతకాలు, నాలుగు కాంస్య పతకాలు సాధించారు. రాష్ట్ర తైక్వాండో సంఘం నాయకులు శ్రీనివాస్, శ్రీహరి, వెంకటస్వామిలు బహుమతులు ప్రదానం చేశారు.

బంజారా కాశీ పుణ్యక్షేత్రాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే

నేరడిగొండ: బంజారా ప్రజల ఆరాధ్య దైవం బంజారా గురు సంత్‌శ్రీ రామారావ్ మహరాజ్ పుణ్య సమాధిని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దర్శించుకున్నారు. గురు పౌర్ణమి సందర్భంగా ఆదివారం మహారాష్ట్రలోని బంజారా కాశీ ప్రముఖ పుణ్యక్షేత్రం పోరదేవి ఆలయాన్ని సంత్‌శ్రీ శేఖర్ మహరాజ్‌తో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. బోథ్ నియోజకవర్గ ప్రజలపై తల్లి జగదాంబదేవి సేవాలాల్ మహరాజ్ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలి వేడుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట ప్రేమ్‌సింగ్, విష్ణు, పరశురాం ఉన్నారు.

'ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత మీకెక్కడిది?'

కైలాస్‌నగర్: రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలకు లేదని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ప్రజాసేవభవన్‌లో మాట్లాడారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్, మాజీ ఎమ్మెల్యే జోగు రామన్నల తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో వందల ఎకరాలున్నవారికి, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు పెట్టుబడి సాయం అందించారని ఆరోపించారు. అధికారం చేపట్టిన ఏడు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తుందన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి ఏం చేశారో ప్రజలకు తెలుసన్నారు. ఒకేసారి రూ.31 వేల కోట్ల రుణమాఫీ చేసి కాంగ్రెస్ చరిత్ర సృష్టించిందన్నారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు సోయి లేకుండా విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. సమావేశంలో నాయకులు తుమ్మల వెంకట్ రెడ్డి, కలాల శ్రీనివాస్, ఆవుల వెంకన్న, లోక ప్రవీణ్ రెడ్డి, బి.గంగారెడ్డి, షకీల్, కిషన్ పాల్గొన్నారు.

మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు

కైలాస్‌నగర్: అఖిల భారత కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలను ఆదివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రజాసేవభవన్‌లో కేక్‌కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. నాయకులు పరస్పరం కేక్ తినిపించుకుని, ఆయన నిండు నూరేళ్లు ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. పట్టణ అధ్యక్షుడు గుడిపెల్లి నగేశ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, గిమ్మ సంతోష్, లోక ప్రవీణ్ రెడ్డి, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు మునిగెల నర్సింగ్, చరణ్ గౌడ్, సామ రూపేష్ రెడ్డి, పోరెడ్డి కిషన్, ఖయ్యుమ్, తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌రూరల్: అఖిల భారతీయ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే జన్మదిన వేడుకలను తెలంగాణ కిసాన్‌కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మావల మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్, రాజన్న, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు, సురేశ్, ప్రవీణ్, గౌతమ్, వెంకటేశ్, దినేష్, అఖిల్, అనిల్, హరీష్, శ్రీకర్ పాల్గొన్నారు.



కేక్ తినిపించుకుంటున్న నాయకులు

నేరడిగొండ: కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా సీనియర్ నాయకుడు ఏలేటి అశ్విన్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఆదివారం నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎస్టీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జాదవ్ వసంత్‌రావు, కుర్మే మహేందర్, నల్ల శ్రీకాంత్ రెడ్డి, రాంలక్ష్మణ్ గౌడ్, బరే నాగేందర్, చందు, కిరణ్, ఏర్ల శ్రీకాంత్, అన్నెడ్డి సాగర్‌రెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

ఇచ్చోడ: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ ప్రకటించాలని తపస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సునీల్ చౌహాన్, వలభోజి గోపీక్రిష్ణ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో తపస్ మండల కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతీ పాఠశాలలో స్కావెంజర్లను నియమించాలన్నారు. ప్రధానోపాధ్యాయులకు బోధనేతర విషయంలో పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. అనంతరం తపస్ మండల నూతన కార్యవర్గన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బింగి రాజన్న, ప్రధాన కార్యదర్శిగా గడ్డెవార్ శ్రీనివాస్, ఆర్థిక కార్యదర్శిగా జాదవ్ అఖిల్, సహఅధ్యక్షుడిగా మహదు, ఉపాధ్యక్షుడిగా రాథోడ్ రమేశ్, కార్యదర్శులుగా జాదవ్ ఓంప్రకాశ్, రాథోడ్ సంజీవ్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు బత్తుల గంగాధర్, మెస్రం రాజ్‌కుమార్, సురేశ్‌జోషి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సునీల్ చౌహాన్

అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు

నార్నూర్: ప్రభుత్వ ఉద్యోగులు అంకిత భావంతో పనిచేస్తేనే సమాజంలో తగిన గుర్తింపు ఉంటుందని ప్యాక్స్ చైర్మన్ ఆడే సురేశ్, మాజీ సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ గజానందు నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని శ్రీసేవాలాల్ కమ్యూనిటీ హాల్ ఆశ్రమ పాఠశాలలో కామాటిక విధులు నిర్వర్తిస్తూ.. ఉద్యోగ విరమణ పొందిన రుక్మాబాయి, కొమురయ్య దంపతులను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. 40 ఏళ్లు ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు సేవలు చేస్తూ అందరి ప్రశంసలు పొందుతూ విధులు నిర్వర్తించారని కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు, పదవీ విరమణలు సహజమన్నారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు చౌహాన్ యశ్వంత్ రావు, ఫకీరా నాయక్, రాథోడ్ దిలీప్, సుభాష్, శ్రీరాం, మాణిక్ రావు, రాథోడ్ భారత్, కోడెల మహేందర్ పాల్గొన్నారు.



రుక్మాబాయి కొమురయ్య దంపతులను సన్మానిస్తున్న గ్రామస్తులు

సంక్షిప్తం..

రోగులకు పండ్లు పంపిణీ

ఆదిలాబాద్‌టౌన్: గురుపౌర్ణమిని పురస్కరించుకొని సత్యసాయి సేవ సమితి ఆధ్వర్యంలో ఆదివారం రిమ్స్‌లో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు వైశాలి, సారిక, సందీప్, శివాజీ, విజయ్, ప్రవీణ్, విలాస్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో అక్షరాభ్యాసం

ఎదులాపురం: గురు పౌర్ణమిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని సంజయ్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం నిర్వహించారు. ముందుగా గురువుకు, సరస్వతీదేవికి పూజలు నిర్వహించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ గౌరీరాణి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం మాట్లాడుతూ తల్లిదండ్రులు చిన్నారులను అంగన్‌వాడీలకు పంపించాలని కోరారు. అంగన్‌వాడీ టీచర్ అపర్ణ, ఆయా గంగమ్మ, చిన్నారులు, పోషకులు పాల్గొన్నారు.

పేదల ఆకలి తీర్చడమే లక్ష్యం

ఆదిలాబాద్‌టౌన్: పేదల ఆకలి తీర్చేందుకు పలు సేవ కార్యక్రమాలు చేపడుతున్నట్లు న్యూ రెయిన్‌బో వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు కొమ్ముల రాము అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్, రైల్వే స్టేషన్, నేతాజీచౌక్, వినాయక్‌చౌక్, పంజాబ్ చౌక్ ప్రాంతాల్లో వృద్ధులు, దివ్యాంగులకు, యాచకులకు ఆహార పొట్లాలు పంపిణీ చేశారు.

అగ్నిమాపకశాఖ అధికారులకు సన్మానం

ఆదిలాబాద్‌టౌన్: బదిలీపై వెళ్తున్న అగ్నిమాపక శాఖ అధికారులను ఆ శాఖ ఉద్యోగులు సన్మానించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో హైదరాబాద్‌కు బదిలీపై వెళ్తున్న జిల్లా ఫైర్ అధికారి .కేశవులు, అసిస్టెంట్ డీఎఫ్‌వో గోవర్ధన్‌లను శాలువాతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్‌వో శివాజీ, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ఆదిలాబాద్‌టౌన్: వర్షాకాలంలో వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వైద్యులు ఆదర్శ్ రెడ్డి, డాక్టర్ నివేదిత రెడ్డిలు అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని కేఆర్‌కే కాలనీలో రితన్య పిల్ల, కంటి ఆస్పత్రి, బెస్ట్ ఫ్రెండ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ సభ్యులు అజీజ్, మాజీ ఎంపీటీసీ సంతోష్, షేక్ సాదుల్ల, రాజు, సతీష్, భావన సింఘ్, సాబీర్, ఆసిఫ్ అలీ, పవన్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

మదినపూర్ మహరాజ్‌ను కలిసిన ఎమ్మెల్యే

నేరడిగొండ: బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదివారం మహారాష్ట్రలోని కిన్వట్ మదినపూర్ మహరాజ్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బోథ్ నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, మీ ఆశీస్సులు ఉండాలని వేడుకున్నారు.

క్లుప్తంగా

బుద్ధుడి బోధనలు ఉన్నతమైనవి

ఇంద్రవెల్లి: బుద్ధుడి బోధనలు సమాజంలో ఉన్నతమైనవని బౌద్ధ భిక్షువు పూజ్యభంతే జీవక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని మిలింద్‌నగర్ త్రీరత్న బుద్ధ విహార్‌లో గురుపౌర్ణమిని పురస్కరించుకొని బౌద్ధ వర్షవాస్ దివస్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ బుద్ధుడి మార్గాలను పాటించాలన్నారు. బుద్ధుడితోనే సమాజంలో అన్నివర్గాలకు శాంతి సందేశాలు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో కామ్‌రాజ్ వాగ్మారే, లక్ష్మణ్, మస్కే రాజువర్ధన్, ఆనంద్‌రావ్, సునీల్, గౌతం సోమోరే, బాబు, సంతోష్ పాల్గొన్నారు.

వరదనీరు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటాం

ఇంద్రవెల్లి: మండలంలోని త్రివేణి సంఘం చెరువు మత్తడి నుంచి బయటకు వచ్చే వరద నీరు ప్రధాన రహదారిపై రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటామని ఎంఐ డీఈ రాథోడ్ వినోద్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదివారం ముత్నూర్ త్రివేణి సంఘం చేరువు మత్తడి కింద మరమ్మతులు పనులు చేపట్టారు. ప్రధాన రహదారిపై వరదనీరు రాకుండా ఉండేందుకు జేసీబీ సహాయంతో బండరాళ్లను తొలగించి కట్ట వేశారు. గత సంవత్సరం వర్షాలు అధికంగా కురువడంతో వరద నీరు ప్రధాన రహదారిపై చేరి, రోడ్డు కోతకు గురైందన్నారు. కార్యక్రమంలో ఏఈఈ ప్రవీణ్‌కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ కల్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖలో విలీనం చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఉట్నూర్‌రూరల్: సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలని తెలంగాణ సమగ్ర ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ.. గత 15 సంవత్సరాలుగా ఎస్ఎస్ఏ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై నివేదికను సమర్పించడం జరిగిందని, ఎస్ఎస్ఏ ఉద్యోగులకు హెల్త్‌కార్డులు అందించాలని, ఉద్యోగులకు రూ. 5 లక్షల జీవిత బీమా అందించాలని, పేస్కేల్ అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ధరంసింగ్, తదితరులు పాల్గొన్నారు.

రిమ్స్‌లో వన మహోత్సవం



మొక్క నాటుతున్న డైరెక్టర్

ఆదిలాబాద్‌టౌన్: రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో ఆదివారం వన మహోత్సవ నిర్వహించారు. రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ వైద్యులతో కలిసి ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రిమ్స్ డైరెక్టర్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని అన్నారు. రిమ్స్‌లో వెయ్యి మొక్కలు నాటడమే లక్ష్యమన్నారు. నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యతలను మెడికోలకు అప్పగించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వైద్యులు తిప్పె స్వామి, సత్యనారాయణ, చంపత్‌రావు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ అధ్యక్ష బరిలో రుపేష్‌రెడ్డి

కైలాస్‌నగర్: యువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్ష బరిలో ప్రధాన కార్యదర్శిగా ఉన్న సామ రుపేష్‌రెడ్డి నిలిచారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 5 నుంచి అక్టోబర్ 5 వరకు ఆన్‌లైన్ ద్వారా యువజన కాంగ్రెస్ ఎన్నికలను నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి ఈనెల 11న ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ సోమవారంతో ముగియనుంది. అధ్యక్ష పదవీ కోసం ఆదివారం ఆయన ఆన్‌లైన్ ద్వారా తన నామినేషన్‌ను దాఖలు చేశారు. పార్టీ నాయకులు ప్రత్యేక యాప్ ద్వారా జరిగే ఓటింగ్‌లో పాల్గొని గెలిపించాలన్నారు. వచ్చే నెల 5 నుంచి ప్రారంభమయ్యే ప్రచారంలో ఆదిలాబాద్ నియోజకవర్గ పరిధిలోని యువతీ, యువకులు మద్దతుగా నిలవాలని కోరారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

నార్నూర్: మండలంలోని గుంజాల గ్రామానికి చెందిన యువతి ఆత్రం విజయలక్ష్మి డీఎస్సీ పరీక్షలకు సంసిద్ధమవుతూ అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని కాంగ్రెస్ ఆదిలాబాద్ పార్లమెంట్ నాయకురాలు ఆత్రం సుగుణ అన్నారు. ఆదివారం బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆమె వెంట నాయకులు దేవరావు, జాకురుల్లాఖాన్, మహేందర్ ఉన్నారు.

ఘనంగా గురుపౌర్ణమి

కైలాస్‌నగర్: గురు పౌర్ణమి వేడుకలను ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. వేకువజాము నుంచే సాయిబాబా, దత్తాత్రేయుడి ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా కేంద్రంలోని శాంతినగర్, టీచర్స్‌కాలనీలో, క్రాంతినగర్ కాలనీల్లోని సాయిబాబా ఆలయాలతో పాటు రాంనగర్, మహలక్ష్మివాడలోని దత్తమందిరంలో అర్చనలు, అభిషేకాలు చేశారు. టీచర్స్‌కాలనీలోని సాయిబాబా ఆలయంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

బోథ్: మండల వ్యాప్తంగా గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తమ గురువులను సత్కరించారు. మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయుడు వైద్య సురేశ్‌ను శిష్యులు శాలువాతో సత్కరించారు. గురువులను దైవంగా భావించాలన్నారు.

జైనథ్: మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గిరిధారి భక్తులంత స్వామి సుందర చైతన్యానంద స్వామి చిత్రపటానికి పూజలు నిర్వహించి, తమ గురుభక్తిని చాటుకున్నారు.

- జైనథ్ మండలంలోని దీపాయిగూడ గ్రామంలో నిర్వహించిన గురుపౌర్ణమి వేడుకల్లో మాజీ మంత్రి జోగు రామన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్న జీయర్ స్వామి చిత్రపటానికి ఆయన శిష్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సనాతన హిందూ ధర్మ పరిరక్షణలో గురువుల పాత్ర చాలా గొప్పదన్నారు. ఆయన వెంట నాయకులు మెట్టు ప్రహ్లాద్, కుమ్రరాజు, తదితరులు ఉన్నారు.



గురుపౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న జోగు రామన్న

బేల: మండలకేంద్రంతో పాటు బెదోడ, డోప్టాల గ్రామాల్లో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. స్థానిక ప్రధాన వీధుల గుండా ఆధ్యాత్మిక గురువు బాజీరావు బాబా చిత్రపటంతో పల్లకీ శోభాయాత్ర నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



దోప్టాలలో భక్తుల శోభయాత్ర



పూజలు చేస్తున్న ప్రధాన్ సమాజ్ పెద్దలు

ఇంద్రవెల్లి: మండల కేంద్రంలోని ప్రధాన్‌గూడలో గురుపౌర్ణమిని పురస్కరించుకొని గొండి ధర్మగురు హీరాసుక్క గురువు చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామపటేల్ గేడం జ్ఞానేశ్వర్, గ్రామ పెద్దలు గేడం దేవ్‌రావ్, సోయం రాందాస్, కుమ్రం భీంరావ్, సోనేరావ్, కనక భీంరావ్, రజినికాంత్, గేడం ఉమేష్, హీరామన్, రాము పాల్గొన్నారు.

వెల్‌నెస్ శిబిరానికి స్పందన

బోథ్: మండల కేంద్రంలోని వాసవి పాఠశాలలో ఏర్పాటు చేసిన వెల్‌నెస్ శిబిరానికి స్పందన వచ్చింది. ఆయా గ్రామానికి చెందిన ప్రజలకు వివిధ రకాల చికిత్సలు, ఆహారపు అలవాట్లు, బరువు పెరగడం, తగ్గడం వంటి అంశాల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, సంజన రెడ్డి, మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు అనిల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి గంగయ్య, రంజిత్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.



వెల్‌నెస్ శిబిరంలో పాల్గొన్న గ్రామస్తులు